ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందిస్తాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ : జక్లేర్‌లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మక్తల్/ఊట్కూర్, ఏప్రిల్ 5 : రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని జక్లేర్‌లలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారంగా సీఎం రేవంత్‌రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఊట్కూర్ మండలం పులిమామిడి, నిడుగుర్తి గ్రామాల్లోని రేషన్ షాపు వద్ద రేషన్ లబ్ధిదారులకు స న్న బియ్యం పంపి ణీ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, తాసీల్దార్ రవి, మాజీ జెడ్పీటీసీ సూర్య ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్, ఏవో గణేశ్ రెడ్డి, హుస్సేన్, శివరామరాజు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జడ్చర్ల, ఏప్రిల్ 5 : మిషన్ భగీరథ ద్వారా ప్రజలు తాగునీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం వహించే వాటర్‌మెన్లపై కఠిన చర్యలు తీసుకుం టామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ప్రకటనలో హెచ్చరించారు. గతంలో హెచ్చరించినా తమ వైఖరిని మార్చు కోని వాటర్‌మెన్లను విధుల నుంచి తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించడానికి కూడా వెనుకాడ బోమని పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవికాలంలో ఎండలు ముదురుతున్న నేప థ్యంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులు, సిబ్బందిపై ఉందని మిషన్ భగీరథ వాటర్‌మెన్ల పనితీరుపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ నీటిని సరఫరా చేసి తమకు కావాల్సిన పరిశ్రమలకు ఎక్కువ నీటిని పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని, బాలానగర్, జడ్చర్ల మండలాల్లో వాటర్‌మెన్‌లపై ఇలాంటి ఫిర్యాధులు వచ్చినట్లు పేర్కొన్నారు. వాటర్‌మెన్‌లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిర్ణీత సమయంలో నీటిని సరఫరా చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి నీటి ఇబ్బందులుంటే ప్రజలు జడ్చర్ల ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు లు చేయాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదే మనగ నా క్లయింట్ దిగువ తెలిపిన వాటిని కొనుగోలు చేయదలిచారు:

1. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.63ఇ/2లో ఎక.4.09 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**మహేష్ తండ్రి శ్రీ నర్సప్ప, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130091063)**
2. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.64ఇ/1లో ఎక.2.36 గుంటలు సర్వే నం.76ఆలో ఎ.5.12 గుంటలు. మొత్తం ఎ. 08.08 గుంటలు. విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**లలిత భర్త నర్సప్పకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130091062)**
3. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.75ఈ/1/1లో ఎక.1.00 గుంటలు మరియు సర్వే నెం. 75ఈ/2లో ఎక.1.22 గుంటలు, మొత్తం ఎక.2.22 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**అశోక్ కుమార్ గౌడ్ తండ్రి హన్మేనప్పకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130091205)**
4. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.77/ఆ1/3లో ఎక.0.10 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**వినోద్ కుమార్ తండ్రి రామచంద్రరావుకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090975)**
5. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.77/ఆ1/5లో ఎక.4.07 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**సత్యనారాయణ తండ్రి మాధవరెడ్డికు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090977)**
6. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.77/ఆ1/1లో ఎక.0.26 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు- **నర్సింహ్మా కిషన్‌రావు తండ్రి కిషన్‌రావుకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090973)**
7. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.77/ఆ1లో ఎక.0.27 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**జమున బాయి భర్త మోహన్ రావుకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090974)**
8. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.77/ఆ1/4లో ఎక.0.10 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**శాంతాబాయి భర్త నరేంద్ర రావుకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090976)**
9. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.78ఆ/1/2లో ఎక.0.04 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**పిట్టల సాంబశివ తండ్రి పిట్టల నాగభూషణంకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090903)**
10. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.78ఇ/1లో ఎక.0.16 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు - **మోహన్ కుమార్ తండ్రి దేవేంద్రప్పకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090220)**
11. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.78ఆ/1/1లో ఎక.0.04 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు - **పిట్టల రోహిత్‌నాథ్ తండ్రి పిట్టల నాగభూషణంకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090902)**
12. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.78ఆ/1/1లో ఎక.0.04 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**బాబు తండ్రి తిమ్మయ్యకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130090156)**
13. హిందూపూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణ పేట్ జిల్లా వద్ద గల, సర్వే నెం.78ఆ/1/2లో ఎక.0.04 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు-**వీర బసవ తండ్రి మల్లప్పకు చెందినది, పట్టా పాస్‌బుక్ నంబర్ (టి01130091214)**

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏవేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకదారునను సంప్రదించవమ్మను, ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయింలు లేవని భావించబడును మరియు ఆతరువాత అందిన ఏవేని క్లెయింలు పరిగణించబడవు. నా క్లయింట్ సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

సం/- దేవారి.పి, అడ్వకేట్
ఫ్లాట్ నెం.180/పి, శ్రీమారుతి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026, ఫోన్: (0)-27055585/27716501/ 27731757/ 27735558, మొబైల్ నెం.9849025380

నష్టపరిహారం చెల్లించాలి

ధన్వాడ, ఏప్రిల్ 5 : మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు ఇంకిపోయి పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు.

లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక

పాలమూరు, ఏప్రిల్ 5 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ద్వారకామాయి సాయిబాబా ఆలయంలో 2025-2026కు సంవత్సరానికి గానూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్య క్షుడుగా సుదర్శన్‌యాదవ్, కార్యదర్శిగా చిన్నయ్య, కోశాధికారిగా నాగరాజులను ఎన్నుకున్నారు.

మహ్మదాబాద్‌లో బాబుజగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

ఊట్కూర్ : జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్ : విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మూసాపేట : నిజాలాపూర్‌లో నివాళులర్పిస్తున్న జీపీ కార్యదర్శి సురేశ్‌కుమార్

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

- ఊరూరా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- మహబూబ్‌నగర్, నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయాల్లో నివాళులర్పించిన విజయేందిరబోయి, సిక్తా పట్నాయక్

బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతారని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాలు, ఆయా గ్రామా ల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద శనివారం జయం తి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక, రాజకీయ బానిసత్వంపై జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని పలువురు కొనియాడారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ కార్యాలయాల్లో ఆయా జిల్లాల కల్లెక్టర్లు విజయేందిరబోయి, సిక్తా పట్నాయక్ జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 5

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి

నారాయణపేట : నివాళులర్పిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : పీయూ పరిపాలన భవనంలో నివాళులర్పిస్తున్న అకాడమిక్ కోఆర్డినేటర్, అధ్యాపకులు

దేవరకద్రలో నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లటౌన్ : ప్రభుత్వ దవాఖానలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్లు, వైద్యసిబ్బంది

హన్వాడ : టంకరలో జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మక్తల్ : బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

మరికల్ : ధన్వాడలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లలో పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్

- వాహనపత్రాలు లేని 15 బైక్‌లు, ఆటో సీజ్
- ఇంటింటిని పరిశీలించిన పోలీసులు

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 5 : కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శనివారం జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావి గడ్డ, ఫజల్‌బండ ప్రాంతాల్లో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది ఇంటింటికెళ్లి తని ఖీలు నిర్వహించారు. ఇండ్లలో నివాసముంటున్న వారి ఆధార్‌కార్డులను పరి శీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. సరైన వాహనపత్రాలు లేని 15 ద్విచక్రవా హనాలు, ఓ ఆటోను స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ స్థానికులతో మాట్లాడారు. ప్రజల భద్రత పోలీసుశాఖ ప్రథమ ప్రాధాన్యతలో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్‌ను చేపట్టి అనుమానస్పద వ్యక్తులను, అక్రమ కార్యకలాపాలను గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల తమ పరిసరాల్లో అనుమానస్పద వ్యక్తులు, వాహనాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే కొత్తగా అద్దెకు వచ్చే వ్యక్తుల వివరాలను స్థానిక పోలీసుస్టేషన్‌లో నమోదు చేయాలని సూచించారు. అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారమిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్సైలు జయప్రసాద్, మల్లేశ్, చంద్రమోహన్, ఖాదర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిలో నివాసముంటున్న వారి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

కార్యకర్తలకు అండగా ఉంటా

- పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

గండీడ్, ఏప్రిల్ 5 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జంగంరెడ్డి పల్లిలో బీర్ఆర్ఎస్ కార్యకర్త నామాల ఆనంద్ గారి తల్లి మృతి చెందడంతో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం అందజే శారు. అనంతరం కొండెడ్డిపల్లిలో సీనియర్ కార్యకర్త మలేకాడి పెద్ద వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పి పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివా స్‌రెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీను, వెంకన్న, అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ హన్మంత్, భీమయ్య, శ్రీనివా స్‌రెడ్డి, వెంకట్‌రాములు, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూ బ్‌నగర్, ఏప్రిల్ 5 : పట్టణంలో శాంతి భద్రతలను కాపాడుకోవడంలో ప్రతిఒక్కరూ సహకరించాలని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయా మత పెద్దలతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మతాల మధ్య స్నేహభావన పెంపొందించుకోవాలన్నారు. సంఘంలో సమగ్ర అభివృద్ధికి శాంతి అవసరమనీ, పోలీసు శాఖ ఎల్లప్పుడు ప్రజలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. సమావే శంలో వన్ టౌన్ సీఐ అప్పయ్య, టుటౌన్ సీఐ ఇజా జ్ ఉద్దీన్, శాంతి సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఊట్కూర్ : సాంస్కృతిక ప్రదర్శనతో అలరిస్తున్న విద్యార్థులు

ఊట్కూర్, ఏప్రిల్ 5 : మండలంలోని మద్గుపూర్ ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హెచ్ఎం శివరాజ్ మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన చేపట్టి బంగారు భవిష్య త్తు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక విభాగం, క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు సత్యపాల్, భాస్కర్, ఉపాధ్యాయులు మహేశ్, నర్మద, శ్రీదేవి, పాఠశాల చైర్మన్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్

గండీడ్, ఏప్రిల్ 5 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తుకు అడుగు పడుతుందని వక్త కృష్ణ స్వామి, ఈశ్వరప్ప అన్నారు. వెన్నాచేడ్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు సాయిలు, రమేశ్, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, గోపాల్, మాజీ ఎంపీటీసీ రేణుక పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Shabad Yadaiah S/o S. Rama Chandraiah, aged 51 years, Occ: Business, R/o H.No.4-418/1, Indra nagar colony, Bhoothpur Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.387 Middle part extent 120 sq.yards, in Sy.No.26/p, 27/p, 28, 29, 31, 32 situated within the limits of Nandaram Village, Balanagar Mandal, Mahabubnagar Dist., **bounded by: East:** Plot No.386 part, **West:** 33 ft. Road, **North:** Plot No.387 north part, **South:** Plot No.387 south part.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. Thammali Kalpana W/o Thammali Dileep Kumar, aged 39 years, Occ: House hold, R/o Thokkudubanda Thanda, Acharyapur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.23, extent 71.66 Sq. yards, in Sy.Nos.7 situated within the limits of Koilkonda Village & Mandal, Mahabubnagar Dist., **bounded by: East:** Plot No.24, **West:** Land of others, **North:** Plot No.25, **South:** 15 ft. Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పేకాట స్థావరంపై దాడులు

స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

ఊట్కూర్, ఏప్రిల్ 5: పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు నగదు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై కృష్ణంరాజు కథనం మేరకు మండల శివారులో శనివారం మధ్యాహ్నం సమయంలో కొందరు పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, పోలీసులు దాడులు చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,700నగదు, 6సెల్ ఫోన్లు, 3 బైక్‌లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

దేవాలయానికి విగ్రహాల వితరణ

ఆంజనేయస్వామి విగ్రహాలను అందజేస్తున్న దాతలు

నవా బ్‌పేట, ఏప్రిల్ 5 : మండలంలోని కూచూర్ పెరుమాళ్ల ఆంజ నేయస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు గానూ అదే గ్రామానికి చెందిన గుడిపల్లి మల్లయ్య, సత్యమ్మ దంపతులు ఆంజనేయస్వామి విగ్రహాలను వితరణ చేశారు. మల్లయ్య దంపతులు వారి సొంత డబ్బులు రూ.3.25లక్షలు వెచ్చించి రెండు ఆంజ నేయ స్వామి విగ్రహాలతోపాటు భజన సామగ్రిని ఆలయానికి అందజేశారు. శనివారం ఆలయ ఆవరణలో గ్రామ పెద్దలకు విగ్ర హాలతోపాటు భజన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య దంపతులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నయ్య, రాములు, స్వామి, బాలయ్య, నర్సింహులు, ఆంజ నేయులు, చెన్నయ్య పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మాగనూరు, ఏప్రిల్ 5 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, గిట్టుబాటు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి పోలప్ప, తాసీల్దార్ సురేశ్ అన్నారు. శనివారం మండలంలోని మందిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాజ్ రెడ్డి పాల్గొన్నారు.

రేషన్‌షాపుల్లో బియ్యం లేవు

బియ్యం లేక బంద్ ఉన్న రేషన్‌షాపు

భూత్పూర్, ఏప్రిల్ 5: ప్రభుత్వం హడావుడిగా చేసిన సన్నబియ్యం పంపిణీ ప్రారంభాలకే తప్పా ప్రజలకు అందజేయడంలో వెనుకంజ వేసిందని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. మండలంలో తాటికొండ, భూత్పూర్‌లో సన్న బియ్యం ఇస్తున్నారని ప్రజలు దుకా ణాల వద్దకు వచ్చారు. తీరా రేషన్ షాపులు తాళం ఉండడంతో రైతుబంధు, రుణమాఫీ మాదిరిగా సగంసగానికే పరిమితమా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తాసీల్దార్ జయలక్ష్మిని వివరణ కోరగా.. వరుసగా సెలవులు రావడంతో 3, 4 రోజుల్లో స్టాక్‌పాయింట్ నుంచి బియ్యం వస్తాయని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం ల